RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 412 | 27 శనివారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## టీటీడీకి హైదరాబాద్‌కు చెందిన భక్తుడు

# రూ.45 లక్షలు విరాళం



తిరుమల : కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామి కొలువుదీరిన తిరుమల ( Tirumala ) లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు అన్నీ నిండిపోయి బాట గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్‌లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,925 మంది దర్శించుకోగా, 36,297 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.77 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. గురువారం 4.23 లక్షల లడ్డూల విక్రయం జరిగిందన్నారు. 2.40 లక్షల మందికి అన్న ప్రసాదం పంపిణీ జరిగిందన్నారు.

– రూ.45 లక్షలు విరాళం..

హైదరాబాద్ కు చెందిన సాయి బాలాజీ డెవెలపర్స్ సంస్థ శుక్రవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.45 లక్షలు విరాళం ( Donations ) గా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ భాగస్వామి శ్రీ ఆకుల రవి కుమార్ తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం..

## – గంగా జమున సంస్కృతికి అద్దంపట్టే పండుగ : కేసీఆర్



ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీక మొహర్రం అని బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అభివర్ణించారు. మత సామరస్యాన్ని చాటుతూ పల్లె నుంచి పట్నం దాకా సాగే పీర్ల పండుగ గంగా–జమున తెహజీబ్‌కు అద్దంపడుతుందని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హసన్, హుస్సేన్ త్యాగాలను స్మరించుకుంటూ ముస్లింలు జరుపుకొనే వేడుకలో తెలంగాణ ప్రజలు కులమతాలకు అతీతంగా పాల్గొంటారని గుర్తుచేశారు. అన్ని వర్గాల పండుగల స్ఫూర్తితో బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో లౌకికవాదానికి పెద్దపీట వేసిందని గుర్తుచేశారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిందని వివరించారు. ఇదే స్ఫూర్తి భవిష్యత్తులోనూ కొనసాగాలని ఆకాంక్షించారు. మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పునరుద్ఘాటించారు.

# ప్రభుత్వ ఆదాయం పెంచితేనే పీఆర్సీ..

## – ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి షరతు



రోజుకు ఓ గంట అదనంగా పనిచేసి.. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచితేనే, పెరిగిన ఆదాయాన్ని ఉద్యోగుల అవసరాలు తీర్చేందుకు ఉపయోగిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పరోక్షంగా ఆదాయం పెంచితేనే పీఆర్సీ అమలవుతుందనేలా వ్యాఖ్యలు చేశారు.

గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి 16 బ్యాంకర్లతో ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకున్న సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ కలను సాకా రం చేసుకున్న ఉద్యోగులకు రాష్ట్ర ఆదాయం పెంచడం పెద్దకష్టం కాదని పేర్కొన్నారు.

రాష్ట్రంలో కొత్త ఉద్యోగాలు ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడిందని చెప్పారు. పన్నులు కట్టకుండా ఎగ్గొడుతున్న వారిని పట్టుకొనే బాధ్యత ఉద్యోగులదేనని స్పష్టంచేశారు. ఆ ఆదాయాన్ని సైతం ఉద్యోగులకే ఉపయోగిస్తామని తెలిపారు.

పీఆర్సీ విషయంలో ఉద్యోగులు విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని, ఇచ్చిన మాట నిలబెట్టుకొనే ప్రయత్నం చేయాలన్నారు. కాగా, ఆదాయం పెంచితేనే సమస్యలు పరిష్కరిస్తా అని సీఎం చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


**అవును.. గుంపుమేస్త్రీనే..!**

కొందరు తనను గుంపు మేస్త్రీ అని అవహేళన చేస్తారని, ఎవరు ఎలా మాట్లాడినా తాను గుంపుమేస్త్రీనే అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. ప్రతిపక్షాలు దొంగల ముఠాకు గుంపు మేస్త్రీ అని విమర్శిస్తుంటే.. సీఎం మాత్రం దాన్ని ఉద్యోగులకు లింక్ చేస్తూ.. ఉద్యోగుల గుంపు అంతా తనదే అని చెప్పడంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మరోవైపు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే తాను మధ్యతరగతి వాడినే అని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. ఇక గతంలో తమది పోలీసు పటేల్ కుటుంబం అని గొప్పలు చెప్పుకొన్న రేవంత్‌రెడ్డి.. తాజాగా తాను మధ్యతరగతి వాడినే అని మాటమార్చడం కూడా విమర్శలకు దారితీసింది.

# 40 వేల మంది గల్లంతు..

## – వెనెజువెలా భూకంపంలో 589కి చేరిన మృతుల సంఖ్య



కారకాస్: వెనెజువెలాలో సంభవించిన జంట భూకంపాల్లో మృతులు, గాయపడినవారు, గల్లంతైనవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ విపత్తులో ఇప్పటివరకూ 589 మంది మృతి చెందారని, 4,300 మంది గాయపడ్డారని ఆ దేశ ఆరోగ్య శాఖ శుక్రవారం తెలిపింది. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయారని, 40 వేల మందికిపైగా ప్రజల జాడ తెలియడంలేదని పేర్కొంది. భూకంపానికి తీవ్రంగా ప్రభావితమైన లాగువేరాలో పరిస్థితి దయనీయంగా ఉందని వివరించింది. ఇక్కడ వందకుపైగా భారీ భవనాలు నేలమట్టమైనట్లు ఐక్యరాజ్య సమితి ప్రతినిధులు వెల్లడించారు.

**‘ఆపరేషన్ అమిస్టాడ్’ పేరుతో భారత్ సాయం**

జంట భూకంపాలతో అతలాకుతలమైన వెనెజువెలాను ఆదుకునేందుకు ‘ఆపరేషన్ ఆమిస్టాడ్’ పేరుతో భారత్ సహాయక చర్యలు కొనసాగిస్తున్నదని విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ తెలిపారు. దీనిలో భాగంగా సహాయక చర్యలకు అవసరమైన సామగ్రితో భారత్ సైన్యానికి చెందిన రెండు సీ17 విమానాలు బయలుదేరినట్లు చెప్పారు. సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్ క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు రెండు మొబైల్ ఆస్పత్రి టెంట్లు, 25 టన్నులకుపైగా సహాయక సామగ్రి పంపినట్లు తెలిపారు.

**శిథిలాల్లో శిశువు జననం**

భూకంపం సంభవించిన లాగువైరా ప్రాంతంలో శిథిలాల్లో చిక్కుకున్న ఒక మహిళ శిశువుకు జన్మనిచ్చింది. రెండు రోజుల పాటు భవనపు శిథిలాల్లో చిక్కుకుపోయిన ఆమెను రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకువచ్చారు. స్థానికులు ఆ శిథిలాల్లోనే ఆమెకు పురుడు పోశారు. దీనికి సంబంధించిన వీడియోను చూసిన వారంతా కంట తడి పెట్టుకుంటున్నారు.

## అయోధ్య రామ జన్మభూమి విరాళాల సేకరణలో

# రూ. 200 కోట్ల అవినీతి జరిగింది

## : ఎంపీ చామల



అయోధ్య రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ విరాళాల సేకరణలో ఏకంగా రూ. 200 కోట్ల భారీ అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పినప్పటికీ... యూపీ సిట్ పోలీసులు ఆయన సొంత మనుషులనే అరెస్ట్ చేశారని తెలిపారు. కేవలం చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను పదవుల నుంచి తప్పించి బీజేపీ చేతులు దులుపుకుంటే సరిపోదని, ఈ స్కామ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రజల సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని, దేవుడి కోసం సేకరించిన విరాళాల సొమ్ముతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని చామల మండిపడ్డారు. బెంగాల్‌లో మమతా బెనర్జీకి చెందిన 20 మంది ఎంపీలను, మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రేకు చెందిన ఆరుగురు ఎంపీలను ఒక్కొక్కరికీ రూ. 75 కోట్లు ఇచ్చి కొనుగోలు చేయడానికి ఈ రాముడి సొమ్మునే వాడారంటూ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కాపాడారని... ఇప్పుడు చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలను కేవలం పదవుల నుంచి తప్పిస్తే సరిపోదని అన్నారు.

# జగన్ బంగీ జంప్..

## ఆ విషయం అడుగుతానన్న కేటీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఉద్దేశించి చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి. ఒక టెలివిజన్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడుతూ, గతంలో జగన్ చేసిన బంగీ జంప్ గురించి ప్రస్తావించారు. తనకు సాహసకృత్యాలంటే ఇష్టమని, భవిష్యత్తులో స్కైడైవింగ్ చేయాలని ఉందని, అయితే బంగీ జంప్ అంటే మాత్రం ఎంతో భయమని ఆయన వెల్లడించారు. కేవలం ఒకే తాడుపై ఆధారపడి కిందకు దూకడం చాలా భయానకంగా అనిపిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జగన్ చేసిన బంగీ జంప్ అంశాన్ని గుర్తుచేసుకుంటూ, “అది జగన్‌కు ఎలా సాధ్యమైందో నాకు అర్థం కావడం లేదు. ఆయన్ను కలిసినప్పుడు దీని గురించి తప్పకుండా అడుగుతాను“ అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ప్యారాచూట్ సహాయంతో చేసే స్కై డైవింగ్ కంటే బంగీ జంప్ క్లిష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే ఇంటర్వ్యూలో తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవలి మౌనంపై కూడా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ మౌనాన్ని “గోడకు వేలాడుతున్న తుపాకీ“తో ఆయన పోల్చారు. సమయం వచ్చినప్పుడు అది తప్పకుండా గర్జిస్తుందని, ప్రస్తుతం ఆయన మార్గదర్శకత్వంలోనే తామంతా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి సందర్భంలోనూ నాయకుడు ముందుండాల్సిన అవసరం లేదని, అసలైన నాయకుడు వెనుక ఉండి నడిపిస్తారని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జీవీఆర్ కరాటే అకాడమి





హైదరాబాద్, జూన్ 26: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ పర్యవేక్షణలో శుక్రవారం కాచిగూడ లోని జీవీఆర్ కరాటే అకాడమీ లో నిర్వహించిన కార్యక్రమంలో కరాటే విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించారు. కరాటే మాస్టర్ డాక్టర్ జిఎస్ గోపాల్ రెడ్డి కరాటే విద్యార్థులైన భార్గవసాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియాలతో కలిసి ఈ రికార్డు చేశారు. 36 సెకండ్లలో 6 మంది విద్యార్థుల తలలపై ఉంచిన 26 యాపిల్స్ను చేతితో బ్రేక్ చేసి రికార్డు సృష్టించారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ రికార్డు చేసిన గోపాల్ రెడ్డి తో పాటు విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాలక్ష్మి రామన్ గౌడ్, కన్నె ఉమా రమేష్ యాదవ్, డాక్టర్ ఎ.కృష్ణారెడ్డి, కోట్ల నిరంజన్ రెడ్డి, కరీమ్, అమృతరెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, రాజు, సుధాకర్, అనఘ, షైనీ, ద్వైత తదితరులు పాల్గొని రికార్డు గ్రహీతలు అభినందించి సత్కరించారు. జివిఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి తన అసాధారణ కరాటే నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.. ఆరుగురు విద్యార్థుల తలపై ఉంచిన 26 ఆపిల్స్ను కేవలం 36 సెకన్లలో హ్యాండ్ చాప్స్ ద్వారా బ్రేక్ చేసి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ శ్రీ బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సమాజానికి చైతన్యాన్ని కలిగించే సందేశంతో ఈ ప్రపంచ రికార్డును నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కేవలం 36 సెకన్లలో అత్యంత క్రమశిక్షణ, ఏకాగ్రత, భద్రతా ప్రమాణాలతో ఈ విన్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డిని అభినందించారు. ప్రపంచ రికార్డులు కేవలం ప్రతిభను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందించేలా ఉండాలని, ఆ దిశగా డాక్టర్ గోపాల్ రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే ఈ రికార్డులో పాల్గొన్న భార్గవ సాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియ లను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి ధైర్యం, విశ్వాసం, క్రమశిక్షణ ఈ ప్రపంచ రికార్డు విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు జివిఆర్ కరాటే అకాడమీ బృందానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రపంచ రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, మాజీ కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, వివేక్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎ. కృష్ణా రెడ్డి, నేతాజీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ కోట్ల నిరంజన్ రెడ్డి, జివిఆర్ కరాటే అకాడమీ బ్లాక్ బెల్ట్స్ కరీమ్, అమృత రెడ్డి, గణ సంతోషిణి రెడ్డి, రాజు, సుధాకర్, అనఘ, షైనీ, ద్వైతతో పాటు అకాడమీ విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి మరియు విద్యార్థులను అభినందించారు. ఈ ప్రపంచ రికార్డు ద్వారా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జివిఆర్ కరాటే అకాడమీ పిలుపునిచ్చింది.

# సింగరేణి కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బాల్క సుమన్ కి లేదు

## మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ 26జూన్
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, ప్రజలలో రోజు రోజుకూ పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేకనే మతిస్థిమితం కోల్పోయి చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతున్నారని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి , రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్న చంచల్ గూడ జైలు నుండి బెయిల్ విడుదలైన బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాలు ఉండగా, ప్రభుత్వ కార్యాలయాలను తగలబెట్టాలని, రైల్వే పట్టాలను కోయాలని, హింసాత్మక చర్యలకు పాల్పడాలని పిలుపునివ్వడం అత్యంత బాధ్యతారాహిత్యమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు కార్మికుల సమస్యలను పరిష్కరించవని, వారికి మరిన్ని ఇబ్బందులు తెచ్చిపెడతాయని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు బాల్క సుమన్ కి లేదన్నారు. ఎందుకంటే సింగరేణి సంస్థను బలహీనపరిచినది, ఉద్యోగాలను తగ్గించినది, భూగర్భ గనులను మూసివేసి ఓపెన్‌కాస్ట్ గనులను పెంచినది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. బాల్క సుమన్ ఇప్పుడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక సమయంలో దమ్ముంటే రా, పోటీ చేద్దాం అని సవాల్ విసిరిన బాల్క సుమన్‌కు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు ప్రజలు ప్రజా స్వామ్య పద్ధతిలోనే సమాధానం చెప్పారని, గడ్డం వివేక్ వెంకటస్వామిని గెలిపించి సుమన్ అహంకారానికి చెంపపెట్టు కొట్టారని గుర్తు చేశారు. 2018 , ఫిబ్రవరి 22న శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో జరిగిన సభ కోసం బెల్లంపల్లి నుంచి ఆర్జీ-3 వరకు బొగ్గు ఉత్పత్తిని నిలిపివేసి, దాదాపు 20 వేల మంది కార్మికులకు సెలవులు ఇచ్చి బస్సుల్లో తరలించడం నిజం కాదా? జీఎం స్థాయి అధికారుల నుంచి కింది స్థాయి అధికారుల వరకు బస్సులకు కండక్టర్లు, క్లీనర్లుగా పనిచేసిన పరిస్థితి ఏర్పడలేదా? అని ప్రశ్నించారు. ఆ సభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు కొత్త గనులు ప్రారంభిస్తామని ప్రకటించి కొబ్బరికాయ కొట్టారు. కానీ ఎన్ని కొత్త భూగర్భ గనులు ప్రారంభించారో ప్రజలకు చెప్పాలన్నారు. పదివేల కొత్త క్వార్టర్లు నిర్మిస్తామని, పదివేల ఉద్యోగాలు ఇస్తామని, మారుపేర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా? ఓపెన్‌కాస్ట్ గనులకు వ్యతిరేకమని చెప్పిన కేసీఆర్, హరీష్ రావులు అధికారంలోకి వచ్చాక సింగరేణిని ఓపెన్ కాస్ట్ గనుల కేంద్రంగా మార్చలేదా? అని ఎద్దేవా చేశారు. లంచం అడిగితే చెప్పుతో కొట్టండి అన్న కేసీఆర్, మెడికల్ బోర్డుల్లో జరిగిన అవినీతి ఆరోపణలపై బాల్క సుమన్ ఎందుకు మాట్లాడలేదో సమాధానం చెప్పాలన్నారు. సింగరేణి కి చెందిన వేలకోట్ల డి యమ్ ఎఫ్ టీ నిధులు సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ కి తరలిపోతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారో ప్రజలకు వివరించాలని అన్నారు. బొగ్గు గనుల రంగంలో ప్రైవేటీకరణకు సంబంధించిన చట్ట సవరణలకు అప్పటి ఎంపీగా బాల్క సుమన్ మద్దతు తెలిపారనే ఆరోపణలకు సమాధానం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను బలోపేతం చేయడానికి, ప్రజల, కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. కారుణ్య నియామకాలు, ఉద్యోగ భద్రత, కార్మిక సంక్షేమానికి సంబంధించిన సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్మికులను రెచ్చగొట్టి హింసాత్మక చర్యలకు ప్రేరేపించడం కాకుండా, వారి సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక సూచనలు చేయాలని బాల్క సుమన్‌కు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భీమ మల్లేష్, పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల ప్రకాష్, బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు గోపు రాజం, మేకల సురేందర్, ఏల్పుల సత్యనారాయణ, అధికార ప్రతినిధి మొట్టె సుధాకర్, కార్యదర్శులు పైడాకుల శ్రీనివాస్, వెనిగల శ్రీనివాస్, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే బంగారు భవిష్యత్.. విద్యార్థులకు డీసీపీ కె, నారాయణ రెడ్డి పిలుపు

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం.. ఇబ్రహీంపట్నంలో అవగాహన కార్యక్రమం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 26:-
ఇబ్రహీంపట్నం: అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం పోలీసులు, గురు నానక్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం
మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పీ.వి. రాజు, సీఐ మహేందర్ రెడ్డి, పోలీసు అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డీసీపీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడిన డీసీపీ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి పోలీసులు కట్టుబడి ఉన్నారని, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలతో పాటు అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. యువత, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజలందరూ కలిసి పనిచేస్తేనే డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మహిళల సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇందిరమ్మ మహిళా శక్తితో మహిళలకు భరోసా.. చీరల పంపిణీలో ఎమ్మెల్యే మల్ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 26:-
ఇబ్రహీంపట్నం: మహిళల ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తూ, వారి ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని మన్నెగూడ జేఏఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొని మహిళా సంఘాల సభ్యులు, అర్హ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాల్లో కీలక భాగమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ప్రతి మహిళకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించి, కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై యుద్ధానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ శ్రీకారం.

## యువతకు బూడిద రామ్ రెడ్డి చైతన్య పిలుపు




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 26:-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం: యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ ర్యాలీలో యువత, సామాజిక కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ, "డ్రగ్స్ అనేది యువత భవిష్యత్తును నాశనం చేసే సామాజిక మహమ్మారి. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, సమాజ సేవ వైపు యువత అడుగులు వేయాలి. ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ, ప్రతి పౌరుడు డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామి కావాలి. అవగాహనతోనే ఈ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించగలం" అని అన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ, డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణమే బీఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ర్యాలీ సందర్భంగా యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయగా, ప్రజలు ఈ కార్యక్రమానికి విశేష మద్దతు తెలిపారు.

# ఫ్యూచర్ సిటీపై క్లారిటీ ఇచ్చిన తర్వాతనే మహేశ్వరం గడ్డపై అడుగు పెట్టాలి కేటీఆర్.....



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 26
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఫ్యూచర్ సిటీ జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు వత్తుల రఘుపతి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీపై క్లారిటీ ఇచ్చిన తర్వాత కేటీఆర్ మహేశ్వరం గడ్డపై అడుగుపెట్టాలని లేనిపక్షంలో మిమ్ములను అడ్డుకుంటామని సవాల్ విసిరారు మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని జేఏసీగా ఏర్పడి సర్పంచులతో తీర్మానాలు చేపట్టి ప్రభుత్వానికి అందిస్తుంటే సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం అడ్డుకుంటుందని ఆరోపించారు ఈ కార్యక్రమంలో గంగారం సర్పంచ్ దేవేందర్ నాయక్ వెండి తండా సర్పంచ్ గోపాల్ నాయక్ ఉప్పుగడ్డ తండా సర్పంచ్ రాజు నాయక్ ఎర్ర యాదగిరి ఇంద్రకంటి నరసింహ గౌడ్ బిజెపి పోతల సుదర్శన్ యాదవ్ ఎడమ మోహన్ రెడ్డి సిపిఎం నాయకుడు దత్తు నాయక్ దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# 27 రోజుల జైలు నిర్బంధం తర్వాత.. కేటీఆర్‌ను కలిసిన బాల్క సుమన్



దాదాపు నెల రోజుల పాటు జైల్లో ఉన్న చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ గురువారం సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈరోజు ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆయనపై కేసు నమోదయింది. ఈ క్రమంలోనే ఆయనను అరెస్ట్ చేశారు. ఈ కేసుల వల్ల ఆయన ఏకంగా 27 రోజుల పాటు జైల్లో గడపాల్సి వచ్చింది. కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా... తన జైలు అనుభవాలు, తదుపరి న్యాయపోరాటం గురించి చర్చించారు. ఈ కష్టకాలంలో పార్టీ తనకు అండగా నిలిచినందుకు కేటీఆర్‌కు థాంక్స్ చెప్పారు. బాల్క సుమన్‌ను కేటీఆర్ ఆత్మీయంగా హత్తుకుని, ధైర్యం చెప్పారు.

# షాబాద్ గిరిజన తాండాలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ ప్రతిష్టా ఉత్సవాలు




మెదక్,జూన్26(హైద్రాబాద్ ఎస్టేట్): మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గిరిజన తాండాలో నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.శుక్రవారం రోజు షాబాద్ తాండాకు చెందిన విద్యుత్ లైన్మెన్ రమావత్ శంకర్ నాయక్ దంపతులు హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయాన్నే ఆలయం వద్ద మండప పూజలు,అన్న దివాసం,మూల మంత్ర హోమం,కనక దివాసం, మండప దేవత హోమం తదితర పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకలు తిలకించడానికి మండల పరిధిలోని ఆయా తండాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొంటున్నారు.వేడుకలు తిలకించడానికి మండల పరిధిలోని ఆయా తండాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొంటున్నారు.శనివారం రోజు ఆలయంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# పలువురికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శ




దేవరకొండ మండలం రత్య తండాకు చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు వడత్య గణేష్ కుమారుడు వడత్య సిదార్థ్,పెద్ద తండాకు చెందిన రమావత్ లక్ష్మణ్ లు వేరు వేరు రోడ్డు ప్రమాదం లో గాయపడ్డారు.దేవరకొండ పట్టణంలోని సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వడత్య సిదార్థ్ నీ,రాములు నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమావత్ లక్ష్మణ్ నీ దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ రామావత్ నర్సింహ,చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్, బొడ్డుపల్లి కృష్ణ,వడత్య బాలు,ముదిగొండ హరిదాస్,పగిడిమర్రి నాగరాజు ,రాజు, తదితరులు ఉన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్లే గ్రామాభివృద్ధి శూన్యం సర్పంచ్ దేవేందర్ నాయక్

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి సర్పంచ్ దేవేందర్ నాయక్



( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 26:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామానికి చెందిన సర్పంచ్ దేవేందర్ నాయక్...మాట్లాడుతూ మహేశ్వరం నుండి గంగారం వరకు చెట్ల పొదలు మరియు మట్టి ఇరువైపుల నుండి వెడల్పు చేయడం జరిగింది గత పాలకులు పరిపాలించిన గంగారం గ్రామపంచాయతీకి అభివృద్ధి శూన్యం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సీఎం అడుగుజాడల్లో గ్రామాలు అభివృద్ధి చెందుతున్న గంగారం గ్రామపంచాయతీ మహేశ్వరం మండలంలో అభివృద్ధి గంగారం పంచాయతీకి స్థానిక మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ ఆధ్వర్యంలో మంచి అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని స్థానిక గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ వార్డు మెంబర్ సహకారంతో గ్రామాలకు అభివృద్ధి చేయాలని నిర్ణయం వర్షాకాలం ఇబ్బంది పడకుండా ప్రజలకు సౌకర్యమైన రోడ్లు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ వార్డ్ మెంబర్స్ ఎం రవి, కే రాజు, ఎం గోపి, ఏం శ్రీనివాస్, ఏం భాస్కర్ బిచ్చ నాయక్ రాజా తదితులు పాల్గొన్నారు

# ఎదుల్ల సుదేష్ణమ్మ మృతి బాధాకరం

## – మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఎదుల్ల సుదేష్ణమ్మ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం చెన్నారం గ్రామ పంచాయతీ లో ఎదుల్ల సుదేష్ణమ్మ(మాజీ హోంమంత్రి నాయిని నర్సింహా రెడ్డి సహోదరి ) కుటుంబ సభ్యులను దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.అయన వెంట చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్,మాజీ సర్పంచ్ రమావత్ శ్రీను నాయక్,దామోదర్ రెడ్డి వెంకటాచారి, నిరంజన్ పాల్గొన్నారు

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం.. మాదకద్రవ్య రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

## యువతే మార్పుకు మార్గదర్శి.. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకం




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 26:–

హైదరాబాద్: రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ప్రభావం నుంచి పూర్తిగా విముక్తి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం దృఢంగా ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలిలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను బలోపేతం చేస్తూనే ప్రజల్లో విస్తృత స్థాయిలో చైతన్యం కల్పించే చర్యలను చేపడుతోందన్నారు. అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం వంటి అంశాలపై కఠిన నిఘా కొనసాగుతోందని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు, ప్రజాప్రతినిధులు కలిసి యువతను చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

రాష్ట్ర భవిష్యత్తును దెబ్బతీసే డ్రగ్స్ మాఫియాపై ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అవగాహన పెంచి యువతను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా సినీ నటుడు రామ్ పోతినేని, నటి మీనాక్షి చౌదరి విద్యార్థులు, యువత తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో ఉప ముఖ్యమంత్రి అందరితో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ సమాజాన్ని కూడా ఆ దుష్ప్రభావాల నుంచి కాపాడేందుకు కట్టుబడి పనిచేస్తామని, అక్రమ కార్యకలాపాలపై సమాచారం అధికారులకు చేరవేస్తామని, డ్రగ్స్ రహిత తెలంగాణ సాధనలో భాగస్వాములమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు, ఈగల్ ఫోర్స్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు భారీ ఆర్థిక భరోసా..

## రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన గెజిటెడ్ అధికారుల సంఘం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 26:–

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని మైసిగండి ఎంఆర్జీ గార్డెన్‌లో శుక్రవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, సచివాలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఫోరంల నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు మరింత ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో 16 బ్యాంకులతో ప్రభుత్వం కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలను సంఘం హర్షంతో స్వాగతించింది. ఈ నిర్ణయం సుమారు 14 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు భరోసానిస్తుందని సంఘ నాయకులు పేర్కొన్నారు. గత కొంతకాలంగా ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం అభినందనీయమని వారు అభిప్రాయపడ్డారు.

ఇటీవల నిర్వహించిన ఉద్యోగుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతేనని చెప్పిన అంశాన్ని సమావేశంలో నాయకులు ప్రస్తావించారు. ఉద్యోగులు ప్రజాసేవలో కీలక భాగస్వాములని, వారి సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని ముఖ్యమంత్రి వెల్లడించిన మాటలు ఉద్యోగుల్లో నూతన విశ్వాసాన్ని కలిగించాయని పేర్కొన్నారు.

ప్రతి నెలా సమయానికి జీతాల చెల్లింపులు, పెన్షన్ బకాయిల విడుదల, ఉద్యోగుల సంక్షేమ చర్యల అమలు వంటి అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమావేశం అభినందించింది. అలాగే రాష్ట్ర అభివృద్ధి, ఆదాయ వృద్ధి, ప్రజాసేవల మెరుగుదలకు ఉద్యోగులు మరింత బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చింది. అయితే ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన కొన్ని కీలక అంశాలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని సమావేశం తీర్మానించింది. ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ఈహెచ్ఎస్ (జునూ) మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ కమిషన్ (గ్రా=జ) నివేదికను స్వీకరించి 42 శాతం ఫిట్‌మెంట్ అమలు చేయాలని కోరింది. అలాగే పెన్షనర్లతో పాటు ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, పెండింగ్‌లో



ఉన్న ఐదు డీఏలను మంజూరు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి బదులుగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తీర్మానించింది.

సమావేశం ముగింపులో ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ, సాధారణ పరిపాలన శాఖ ఉన్నతాధికారులకు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది. రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఇదే సానుకూల వైఖరిని కొనసాగించాలని సంఘం ఆకాంక్ష వ్యక్తం చేసింది.

# యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై మీ కుటుంబాలను నాశనం చేసుకోవద్దు.

## పాలకులు, అధికారులు కంటితుడు లాంటి కార్యక్రమాలు కాకుండా... నిరంతరమైన కార్యక్రమాలు చేయడానికి శ్రీకారం చుట్టాలి.

### గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్.

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి నరసరావుపేట

నరసరావుపేట/ డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియోగం ప్రపంచానికి, సామాజిక సమస్యగా పరిణమించింది. ఉద్యోగ అవకాశాలు పొందవలసిన యువత ఇలాంటి చెడు వ్యసనాలకి బానిసలైతున్నారని ఐక్యరాజ్యసమితి జూన్ 26న ప్రపంచ డ్రగ్స్, మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవంను ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవాలని 1987లోనే ఐక్యరాజ్యసమితి చెప్పడం జరిగింది. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరమైన కార్యక్రమాలు చేపట్టకుండా కంటి తుడువు లాంటి కార్యక్రమాలు చేసి చేతులు దులుపుకుంటున్నారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం నరసరావుపేట లోని సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు, నాయకులకు ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరపాలని చెప్పడంతో అధికారులు, నాయకులు హంగు ఆర్భాటాలతో తూ..తూ మంత్రంగా కార్యక్రమాలు చేస్తున్నారు. ఆ విధంగా కాకుండా డ్రగ్స్ కు బానిసవుతున్న యువతపై ప్రత్యేకమైన దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆ దిశగా చేయకపోతే ఐక్యరాజ్యసమితి నివేదికల



ప్రకారం సుమారుగా 2030 నాటికి మాదకద్రవ్యాల వ్యాపారం చేస్తున్న వ్యక్తుల యొక్క ఆదాయాలు11 శాతం పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనా వేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధానంగా పల్నాడు జిల్లాని కొన్ని ప్రాంతాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ చైతన్యం లేకపోవడంతో, ప్రధానంగా రెండు రాజకీయ పార్టీల్లో ఉన్నటువంటి యువత డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులకు గురి కావడమే కాకుండా వారి కుటుంబాలను రోడ్డున పడేసుకుంటున్నారు. మత్తుకు బానిసలైన యువత డ్రగ్స్ పొందడం కోసం అనేక ఘాతుకాలకు పాల్పడుతున్నటువంటి సంఘటనలు ఉన్నాయన్నారు. అదేవిధంగా మరికొంతమంది యువత గంజాయి కి బానిసలై దొంగతనాలు చేస్తున్నటువంటి సంఘటనలు ఉన్నాయన్నారు. కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చదువుకున్నటువంటి యువతకు ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు కల్పించన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి వాటికి బానిసలు కాకుండా సమాజ హితం కోసం, మీ కుటుంబ ఆశయాల కోసం యువత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 శనివారం జూన్ 2026

# ప్రపంచ శాంతి కోసం హైదరాబాద్‌లో అంతర్జాతీయ సదస్సు

## రష్యా, ఫ్రాన్స్ సహా పలు దేశాల ప్రతినిధుల సమక్షంలో గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్



హైదరాబాద్, జూన్ 26: ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రముఖ న్యూస్ ఛానల్ మరియు బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హోప్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లో "గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్" ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రష్యా, ఫ్రాన్స్, అమెరికా తదితర దేశాలకు చెందిన అంతర్జాతీయ దౌత్యవేత్తలు, శాంతి దూతలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరై ప్రపంచ శాంతి, మానవతా విలువలు, అంతర్జాతీయ సహకారం, దౌత్య సంబంధాల బలోపేతంపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సదస్సులో గ్లోబల్ ప్రెసిడెంట్ ఇంటర్నేషనల్ డిప్లొమాటిక్ క్లబ్, బ్రిక్స్ కల్చర్ అండ్ మీడియా ఫోరం ఉపాధ్యక్షుడు, ఐక్యరాజ్యసమితి యూపీఎఫ్ పీస్ అంబాసిడర్ డా. సెర్గే ద్వోర్యానోవ్, వరల్డ్ అలయన్స్ "పీస్‌మేకర్" వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి యూరీ సఫ్రోనోవ్, ప్రముఖ న్యూస్ ఛానల్ చైర్మన్ లక్ష్మీరావు, జాతీయ నాయకుడు, ప్రముఖ సామాజికవేత్త దుండ్ర కుమారస్వామి, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు. మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా మాట్లాడుతూ దేశాల మధ్య పోటీ సహజమేనని, కానీ శత్రుత్వానికి తావు ఉండకూడదని అన్నారు. ప్రపంచ భవిష్యత్తుకు సహకారమే మార్గమని, శాంతి నెలకొంటేనే రైతుకు పంట, యువతకు ఉపాధి, పిల్లలకు విద్య, మహిళలకు భద్రత లభిస్తాయని పేర్కొన్నారు. ప్రముఖ ఛానల్ చైర్మన్ లక్ష్మీరావు మాట్లాడుతూ భారతదేశం వేల ఏళ్ల క్రితమే "వసుధైవ కుటుంబకం" అనే సందేశాన్ని ప్రపంచానికి అందించిందని, ప్రపంచమంతా ఒకే కుటుంబమనే భావనతో మానవత్వం, స్నేహం, శాంతి కోసం అన్ని దేశాలు కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జాతీయ నాయకుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ దేశాల సరిహద్దులు వేరైనా, మానవత్వానికి సరిహద్దులు ఉండవని, ప్రపంచాన్ని ఏకం చేసే శక్తి శాంతి మాత్రమేనని అన్నారు. ప్రపంచంలో అత్యంత విలువైన సంపద మనిషి ప్రాణమని, యుద్ధం విధ్వంసాన్ని సృష్టిస్తే శాంతి అభివృద్ధికి మార్గం చూపుతుందని పేర్కొన్నారు. తుపాకులు సమస్యలను పరిష్కరించలేవని, సంభాషణలు, దౌత్య సంబంధాల ద్వారానే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని చెప్పారు. ఆయుధాలపై చేసే వ్యయంకంటే విద్య, వైద్యం, మానవాభివృద్ధిపై పెట్టుబడులు ప్రపంచానికి మరింత మేలు చేస్తాయని, యుద్ధంలో గెలిచిన దేశాలు చరిత్రలో నిలిచినా, శాంతిని కాపాడిన నాయకులు మానవ హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ దేశాలకు చెందిన దౌత్య ప్రతినిధులు, సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు, మేధావులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 4,85,56,75,90,000 విలువైన ఆస్తి కలిగిన భారత స్టాక్ మార్కెట్

## 'బిగ్ బుల్' రాకేష్ ఝున్‌ఝున్‌వాలా మరణానికి ముందు చెప్పిన సందేశం



జీవితంలో నేను ఎంతో డబ్బు సంపాదించాను, విజయ శిఖరానికి చేరుకున్నాను. కానీ ఆసుపత్రి మంచంపై పడుకున్నప్పుడు ఒక నిజం అర్థమైంది – డబ్బు, పేరు, ఆస్తి చివరికి పనికిరావు. మనం కారు నడపడానికి లేదా డబ్బు సంపాదించడానికి ఎవ్వరినైనా నియమించుకోవచ్చు, కానీ బాధను భరించడానికి లేదా మరణాన్ని ఎదుర్కొనడానికి ఎవ్వరినీ నియమించుకోలేం.

మనం పెద్దయ్యాక ఒక విషయం గ్రహిస్తాం – 300 రూపాయల గడియారం అయినా, లక్షల గడియారం అయినా సమయం ఒకటే చూపిస్తుంది. చిన్న ఇల్లు అయినా పెద్ద ఇల్లు అయినా ఒంటరితనం ఒకటే. 5 లక్షల కారు అయినా 50 లక్షల కారు అయినా గమ్యం ఒకటే.

అందుకే..;
నిజమైన ఆనందం డబ్బులో కాదు;
కుటుంబం, స్నేహితులు, ప్రేమ మరియు ఆరోగ్యంలో ఉంటుంది. మీ పిల్లలను కేవలం ధనవంతులుగా కాకుండా సంతోషంగా జీవించడం నేర్పండి.

జీవితాన్ని
అర్థం చేసుకునే!
మూడు ప్రదేశాలు...

ఆసుపత్రి:
ఆరోగ్యం విలువ తెలుస్తుంది.

జైలు:
స్వేచ్ఛ విలువ తెలుస్తుంది.

శ్మశానవాటిక:
జీవితం తాత్కాలికమని తెలుస్తుంది.

అందుకే కుటుంబాన్ని ప్రేమించండి,
తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలపండి,
వినయంగా జీవించండి. చివరికి మనతో ఉండేది డబ్బు కాదు – మంచి సంబంధాలు మరియు ప్రేమ మాత్రమే!

# బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ జి ఆదివారం హైదరాబాద్ వస్తున్న సందర్భంగా హస్తినాపురం డివిజన్లో బిజెపి నాయకులు ముఖ్య సమావేశం.



గౌరవనీయులు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ జీ ఈ నెల 28వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 3:00 గంటలకు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బూత్ అధ్యక్షులు, బీఎల్‌ఓ-2 సభ్యులతో నిర్వహించనున్న ముఖాముఖి సమావేశాన్ని విజయవంతం చేయడంలో భాగంగా, ఈరోజు హస్తినాపురం డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో బీఎల్‌ఓ-2 సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ గారు, రాష్ట్ర సీనియర్ నాయకులు బొగ్గుల మాధవ రెడ్డి గారు పాల్గొని, ఎస్ఐఆర్ (ూ×=) కార్యక్రమంపై బీఎల్‌ఓ-2 సభ్యులు చేపట్టాల్సిన కార్యాచరణ, ప్రజలతో సమన్వయం, నిర్వహణ విధానాలపై మార్గదర్శనం చేశారు.

అదేవిధంగా, ఈ నెల 28వ తేదీన జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబిన్ జీ పాల్గొనే సభకు ప్రతి కార్యకర్త, బూత్ అధ్యక్షుడు, బీఎల్‌ఓ-2 సభ్యుడు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సీనియర్ నాయకులు బొగ్గుల మాధవ రెడ్డి, నరేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ అమరేందర్ రెడ్డి, గౌని వెంకటేష్ గౌడ్, పాశం జీవన్ రెడ్డి, కంది శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, చంద్రకాంత్, గోవర్ధన్ యాదవ్, రాజు మేస్త్రి, మల్లేష్ యాదవ్, రాజవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శివ కుమార్, సృజన, లక్ష్మీకాంత్ రెడ్డి, అంజి ముదిరాజ్, పులికొండ, అనిల్ కుమార్ గౌడ్, నికేష్, లక్ష్మారెడ్డి, నవనీత్, సుధాకర్, ఇంద్ర కుమార్, ఆంజనేయులు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నరసింహ చారి, భాస్కరరావు, సురేష్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.


ఎరుకల మల్లేష్ గౌడ్
అధ్యక్షులు, హస్తినాపురం డివిజన్
భారతీయ జనతా పార్టీ (బీజేపీ)

# చలో హైదరాబాద్ ధర్నాకు బయలుదేరిన ఉప సర్పంచ్ లు



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లో రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నేడు జరగనున్న "హలో ఉప సర్పంచ్ – చలో హైదరాబాద్" మహా ధర్నా కార్యక్రమానికి శాయంపేట మండల ఉప సర్పంచ్‌లు గురువారం తెల్లవారుజామున 5:30 గంటలకు శాయంపేట సెంటర్‌లో అందరూ ఏకమై ఉప సర్పంచ్‌లు అక్కడి నుంచి ఐక్యంగా హైదరాబాద్‌కు పయనమయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనం, ప్రత్యేక అధికారాలు కల్పించడం, ఉప సర్పంచ్ చెక్ పవర్ పై వస్తున్న వార్తలను తక్షణమే ఖండించాలని తదితర ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉప సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు తెలిపారు. "మా హక్కుల కోసం మేమంతా ఒక్కటయ్యాం. శాయంపేట మండలం నుంచి మేఘంలా కదిలి వస్తున్నాం" అని ఉప సర్పంచ్‌లు నినదించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు మస్కి కుమారస్వామి మండల ఉప సర్పంచ్ ల ఫోరం కమిటీ సభ్యులు తుడుం రాజు , దాసరి లక్ష్మారెడ్డి, సంఘాల బిక్షపతి, రావుల శ్రీనివాస్, ముస్కు రాజేందర్ రెడ్డి, ఒంటెల లావణ్య కరుణాకర్, గడ్డం రాజు, మాలోత్ భాస్కర్, బానోతు సుమన్, తౌటం చరణ్, దైనం పెల్లి సుమన్, లక్ష్మణరావు, సాయి,తిరుపతి రెడ్డి, ఐలయ్య, శ్రీనివాస్, రాజ్ కుమార్,భాస్కర్, సాదు రజిత శ్రీనివాస్, హేమ నాయక్, చంద్రమౌళి, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన.... కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి గారు...



మునుగోడు నియోజకవర్గం : చండూరు మండలం, కొండాపురం గ్రామానికి చెందిన శ్రీ దుబ్బాక వెంకన్న గారు 2022 జూన్ 1న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, దీర్ఘకాలంగా వైద్య చికిత్స పొందుతున్నారు... ఆయన చికిత్స కోసం ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిని సైతం విక్రయించి, ఆసుపత్రి ఖర్చులను భరించారు. కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది....ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ చలమల్ల కృష్ణారెడ్డి గారు స్పందించి, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. సమస్యకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా 1,75,000/- ఒక లక్ష డెబ్బై ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందేలా ప్రత్యేకంగా కృషి చేశారు.... అనంతరం శ్రీ చలమల్ల కృష్ణారెడ్డి గారు స్వయంగా బాధితుడిని పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా ముఖ్యంగా పిల్లల చదువులకు సంబంధించిన సహాయం అవసరమైనా తనను సంప్రదించాలని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో పాలకూరి నాగరాజు గారు, భువనగిరి పార్లమెంట్ టీపీసీసీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రామిడి శ్రవణ్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ ఇన్‌చార్జ్ సీత రాహుల్ రాజు పాల్గొన్నారు....


# వివాహ వేడుకల్లో పాల్గొన్న GMR టీం



కల్వేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన దీ=ూ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ గారి కుమారుడు వివాహ వేడుకలకు GMR ఫౌండేషన్ చైర్మన్ దీ=ూ పార్టీ నాయకులు గుట్టపు మచ్చేందర్ గారి ఆదేశాల మేరకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన GMR టీం సభ్యులు ఈ కార్యక్రమంలో GMR గారి నాన్నగారు కల్వేర్ మండల మాజీ ఎంపీపీ గుట్టపు సుశీల అంజయ్య గారు, కృష్ణాపూర్ మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్, కృష్ణాపూర్ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, మార్డి BRS పార్టీ అధ్యక్షులు చెన్నారెడ్డి,నాయకులు గుట్టపు శ్రీనివాస్,పట్వారీ రాములు, గుట్టపు సాయిలు,గుట్టపు నర్సింలు,తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ ప్రాధాన్యత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసి హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు అందుతున్న ప్రజా వినతులను సంబంధిత మండలాలకు వెంటనే పంపించి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలలుగా పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసినప్పటికీ కొందరికి అందలేదని అర్జీలు వస్తున్నాయని తక్షణమే మిగిలిన వాటిని పంపిణీ చేయుటకు శ్రీకారం చుట్టాల ఎమ్మార్వోలకి, విఆర్వోలకి ఆదేశించారు. గ్రౌండ్ సర్వే లో ఎంత భూమి సాగు చేస్తున్నారు ఎంతమంది ఉన్నారు వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు సరిపోయాయా లేవా ఈ- కే వై సి ద్వారా ఆధార్ నెంబరు, డాక్యుమెంట్ నెంబర్ చెక్ చేసుకొని పట్టాదారి పాస్ పుస్తకాలు జారీ చేయలన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.....
ఈ-కేవైసీ, మన మిత్ర, క్రాప్ బుకింగ్, ఓడీఎఫ్ గ్రామాలు, డీఆర్‌డీఏ కార్యక్రమాలు, స్వచ్ఛాంధ్ర తదితర ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, పీఎం సూర్య ఘర్ యోజనలో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ ఓడీఎఫ్ హోదాను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, ఇన్‌చార్జి డీఆర్‌ఓ వై. శ్రీనివాస్‌తో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
27 శనివారం జూన్ 2026

# బీసీ కాలనీలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ



శాయంపేట గ్రామంలోని 305వ పోలింగ్ బూత్ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా బి.ఎల్.ఓ రత్నమాల, బూత్ కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సంబంధిత ఫారాలను సక్రమంగా నింపి సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. ఓటరు జాబితా పరిశుద్ధత, పారదర్శకత కోసం ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# సమగ్ర ఓటర్ గణన ప్రారంభం..



సమగ్ర ఓటర్ గణన లో (SIR) లో భాగంగా మొదటి రోజు కొత్తపల్లి గోరి మండలం లో గల 20 పోలింగ్ బూత్ లలో ఇంటింటి సర్వే లో ఓటర్ ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు పంపిణి చేయడం ప్రారంభించడం జరిగింది. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సంబంధిత బి.ల ఓలు ఇంటింటికి తిరుగుతూ ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణి చేసారు. బి.ల ఓయాప్ లో కూడా పంపిణి చేసిన ఫారాలను నమోదు చేయడం జరిగింది. చెన్నాపూర్, చిన్నకోడేపాక గ్రామాల్లో ఓటర్ల కు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణి చేసే కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ హరికృష్ణ గారు సందర్శిస్తూ బి.ల ఓ, సూపర్ వైజర్ల కు పలు సూచనలు చేశారు. బి.ల ఓ లు భాద్యత యుతంగా ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు ఇచ్చి బి.ల ఓ రిజిస్టర్ నందు పంపిణి చేసిన ఓటర్ సంతకం తీసుకోవాలన్నారు. పంపిణి చేసిన ఫారాలను బి.ల ఓ యాప్ నందు వెంట వెంటనే నమోదు చేస్తూ సంబందించిన బి.ల ఓ సహకారం తీసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో గిర్ధవర్ రాజ్యలక్ష్మి, బి.ల ఓ సూపర్ వైజర్స్ రాజయ్య, వెంకటేష్, గ్రామ పాలన అధికారులు రమేష్, అమరేందర్ రెడ్డి బి.ల ఓ లు విజయ, ప్రదీప్, బిక్షపతి, రాజేశ్వరి బి.ల ఓ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ని ఉపయోగించుకోండి.

## – ఓటు మనందరి బాధ్యత,

## – – 9వ వార్డ్ కౌన్సిలర్ అప్పం కిషన్.



9వ వార్డు పరిధిలో నేటి నుండి SIR ఓటర్ ఆన్లైన్ వెరిఫికేషన్ స్థానిక కౌన్సిలర్ అప్పం కిషన్ ప్రారంభించారు దీూా నల్లబెల్లి శారద సంకటి సాధయ్య ఇంటింటికి వెళ్లి ఓటర్లని నేరుగా కలుసుకొని వారి యొక్క ఓటర్ నమోదు కార్యక్రమం వివరాలు తీసుకొని ఆన్లైన్లో ధృవీకరిస్తూ వార్డులో ఉన్న ప్రతి ఒక్క ఓటరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మీకు ఎక్కడ ఓటునా కూడా ఆన్లైన్లో ద్వారా మీ ఓటును నమోదు చేసుకోవాలని లేనిచో మీ ఓటు తొలగించబడుతుందని 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఏదైనా సలహాలు సూచనలు ఉంటే తెలియజేయాలని సందేహాలు ఉంటే కూడా సంప్రదించాలని స్థానిక కౌన్సిలర్ అప్పం కిషన్ దీూాలు కోరారు ఈ కార్యక్రమంలో దీూా, సంకటి సదయ్య నల్లబెల్లి శారద కాలువల రాజయ్య పప్పుల బిక్షపతి తోకల బాపిరెడ్డి దేవదాసు చందు మేకల శ్రీకాంత్ కొడెపాక రమేష్ బాబు సహోదరు రెడ్డి పిట్టల ఐలయ్య శీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరహా వెంకటాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన ...



మండలంలోని బవులువాడ గ్రామంలోని కొండపై నిర్మించనున్న శ్రీశ్రీశ్రీ వరహా వెంకటాద్రి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రాంకీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రామ్కీ ని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ నిర్మాణ పనులు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# రాబోయే రెండు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు – 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్,




వానలకోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న రెండురోజులు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవనున్నాయి. తెలంగాణలోని సగం జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చని తెలపింది. ఇక హైదరాబాద్ సిటీ విషయానికి వస్తే పొద్దంతా వాతావరణం పొడిగా ఉండి సాయంత్రం రాత్రి వేళల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కొత్తగూడెం, ఖమ్మ, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకుకురుస్తాయని అంచనా వేస్తూ ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల , రాజన్న సిరిసిల్ల , కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో గంటకలు 30 కి.మీలనుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులతో మోస్తరు నుంచి భారీ వర్షం పడుతుందని తెలిపింది. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కూడా అక్కడక్కడా వానలుపడే ఛాన్స్ ఉందని అంచాన వేసింది ఐఎండీ.

# కొత్త పెన్షన్ల మంజూరు, పంపిణీ పై కీలక నిర్ణయం – మార్గదర్శకాలు..!!

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ లో రెండు లక్షల కొత్త పెన్షన్లు అందిస్తామ ని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, భారీ సంఖ్యలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు రావటంతో ప్రభుత్వం ఇప్పుడు వీటి ఖరారు పైన కసరత్తు చేస్తోంది. క్షేత్ర స్థాయి నుంచి దరఖాస్తులతో పాటు గా కొత్త వాటి కోసం లబ్దిదారులు వేచి చూస్తున్నారు. దీంతో.. కొత్త దరఖాస్తుల స్వీకరణ.. మంజూరు పైన తాజాగా మార్గదర్శకాలు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. పంపిణీ ముహూర్తం పైనా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కొత్త పెన్షన్ల కోసం వేచి చూస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. పెన్షన్ల కోసం అర్హులైనవారి నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది. అనంతరం దరఖాస్తులను పరిశీలించి అర్హులైనవారికి పింఛన్లను పంపిణీ చేయనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో సెర్ప్ అధికారులు సర్వే చేపడుతున్నారు. వచ్చే నెల నుంచి ఒంటరి మహిళలకు పెన్షన్లు అందిస్తామని ఇప్పటికే మంత్రి సీతక్క ప్రకటించారు. అయితే, తమకు అర్హత ఉన్నా పింఛన్లు ఇవ్వడం లేదని వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఫిర్యాదు చేస్తున్నారు. అయితే అనర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం సర్వే చేపడుతోంది. ఈ సర్వే తుది దశకు చేరుకుంది. ఈ నెలాఖారుతో సర్వే ముగియనుండగా.. వచ్చే నెల నుంచి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు.

వచ్చే నెల నుంచి పెన్షన్ల పంపిణీ

కాగా, నిజమైన లబ్దిదారులకు మాత్రమే పింఛన్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థను రంగంలోకి దింపింది. ఈ సంస్థ లైవ్ అథెంటికేషన్ సర్వే చేపడుతోంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అనర్హులను గుర్తిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 42 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు. వీరిలో బ్యాంక్ అకౌంట్లలో నేరుగా పింఛన్లు పొందుతున్నవారు 19,04,239 మంది ఉన్నారు. వీరిలో 93,624 మందిని అనర్హులుగా గుర్తించింది. 40,751 మంది మరణించగా.. వీరి పేరిట ఇంకా నిధులు విత్ డ్రా అవుతున్నట్లు గుర్తించారు. 41,689 మంది ఆచూకీ లభించడం లేదు. బి 3,495 మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లగా.. 11 వేల మంది ఆధార్లు చెల్లకపోగా.. వారి ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి. ప్రస్తుతం 15.97 లక్షల మంది సర్వే పూర్తి చేశారు. కాగా.. ఇక నుంచి పెన్షన్లను నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం




మొహర్రం నెలలో 10వ రోజును 'ఆషూరా' అంటారు. షియా ముస్లింలు ఈ రోజున ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరిస్తూ రోడ్లపై ఊరేగింపులు జరుపుతారు, శోకాన్ని ప్రకటిస్తారు. సున్నీ ముస్లింలు ఈ పవిత్ర దినాన ప్రత్యేక ఉపవాసాలు (రోజా) ఆచరిస్తూ దైవారాధనలో గడుపుతారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలలో, ఈ పండుగను మతాలకు అతీతంగా ముస్లింలతో పాటు హిందువులు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. హిందువులు కూడా మొహర్రం సమయంలో పీర్లను పూజించి మొక్కులు చెల్లించుకుంటారు.

పీర్ల పండుగ (మొహర్రం) అనేది ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన మొహర్రం మొదటి 10 రోజుల పాటు ముస్లింలు జరుపుకునే ఒక ముఖ్యమైన సంతాప దినం. ఇస్లామిక్ ప్రవక్త ముహమ్మద్ మనమళ్ళు హసన్, హుసేన్ లు కర్బలా యుద్ధంలో చేసిన వీరోచిత త్యాగాల జ్ఞాపకార్థం దీనిని జరుపుకుంటారు.

ఇస్లామిక్ చరిత్ర ప్రకారం, క్రీ.శ. 680లో ఇరాక్ లోని కర్బలా అనే ప్రదేశంలో ఒక భీకర యుద్ధం జరిగింది. అప్పటి దుర్మార్గమైన పాలకుడు యజీద్ కు, మహమ్మద్ ప్రవక్త మనవడైన ఇమామ్ హుస్సేన్ కు మధ్య ఈ యుద్ధం జరిగింది.

హుస్సేన్ తన కుటుంబ సభ్యులతో, అనుచరులతో కలిసి ధర్మం కోసం, యజీద్ అరాచకాలను ఎదిరించి పోరాడారు. ఈ పోరాటంలో ఇమామ్ హుస్సేన్ తో సహా ఆయన కుటుంబీకులు అందరూ వీరమరణం పొందారు. హుస్సేన్ మరియు ఆయన బంధువుల త్యాగాలను స్మరిస్తూ, వారిని అమరవీరులుగా (షహీద్) భావించి వారి జ్ఞాపకార్థం ఈ సంతాప దినాలను పాటిస్తారు.

ఈ పండుగ సమయంలో ఇమామ్ హుస్సేన్ మరియు హసన్ లను ప్రతీకలుగా భావించి, అలంకరించిన లోహపు (వెండి, ఇత్తడి లేదా ఇనుముతో చేసిన) చేతులను పీర్లు అని పిలుస్తారు. వీటిని 'అషుర్ఖానా' అనే పవిత్ర స్థలంలో ప్రతిష్ఠిస్తారు. కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతాల్లో, "గున్నం" అనే అగ్నిగుండం గ్రామంలోని కేంద్ర భాగంలో శాశ్వతంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో తవ్వబడుతుంది. ఈ సందర్భంగా, గ్రామ పరిసరాల్లోని పాత చెట్లను దేవునికి బలిగా అర్పిస్తూ, పెద్ద మంటలు రేపుతారు. సుమారు వారం రోజుల పాటు కొనసాగే ఉత్సవాలలో, గ్రామమంతటా, అనంతరం అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు నిర్వహించబడతాయి. ప్రజలు తమ కోరికలు నెరవేర్చుకోవాలన్న మొక్కుబాటుగా, మండుతున్న బొగ్గులపై నడిచే సంప్రదాయాన్ని పాటిస్తారు.

భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాన్ని పాటిస్తున్న భారతీయులకు మొహర్రం వంటి పండుగలని మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవడం మంచి పరిణామం.

కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా

# గీసుగొండ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం




అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. విశ్వేశ్వర్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని సెయింట్ జాన్స్ పాఠశాల ఆధ్వర్యంలో, గీసుగొండ పోలీస్ స్టేషన్ సహకారంతో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక నినాదాల పోటీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రాంగణం నుంచి మరియాపురం గ్రామ ప్రధాన వీధుల గుండా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థులు "డ్రగ్స్కు నో --జీవితానికి యెస్", "మత్తు వద్దు-భవిష్యత్తు ముద్దు" వంటి నినాదాలు చేస్తూ ప్రజలకు

మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం మరియాపురం జంక్షన్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు బలమైన సందేశాన్ని అందించారు. ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ పాటు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉ ండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు, విద్యార్థులు, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# విడుదలకు ముందే ప్రకంపనలు సృష్టిస్తున్న హాలీవుడ్ చిత్రం 'ఒడిస్సీ'

ప్రఖ్యాత హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తన నూతన చిత్రంతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నారు. ఆయన దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ది ఒడిస్సీ' చిత్రం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐమ్యాక్స్ స్క్రీన్లన్నింటినీ ప్రత్యేకంగా కేటాయించారు. దీని ప్రభావంతో, జులై 31న విడుదల కానున్న మార్వెల్ చిత్రం 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే'కు ప్రారంభ వారంలో ఐమ్యాక్స్ థియేటర్లు లభించని పరిస్థితి నెలకొంది. ప్రాచీన గ్రీకు రచయిత హోమర్ రచించిన ప్రాచీన గాథ ఆధారంగా రూపొందిన 'ది ఒడిస్సీ'లో మ్యాట్ డామన్ గ్రీకు రాజు ఒడిస్సియస్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను పూర్తిగా ఐమ్యాక్స్ ఫిల్మ్ కెమెరాలతో చిత్రీకరించారు. ఈ ఘనత సాధించిన తొలి ఫీచర్ ఫిల్మ్‌గా ఇది చరిత్ర సృష్టించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా నోలన్, ఐమ్యాక్స్ సంస్థ



సంయుక్తంగా కృషి చేసి ఈ సాంకేతిక మైలురాయిని అధిగమించారు. ఈ కారణం చేతనే ప్రీమియం థియేటర్లలో ఈ చిత్రానికి అగ్ర ప్రాధాన్యత లభించింది. జులై 17న విడుదల కానున్న 'ది ఒడిస్సీ' సుమారు మూడు వారాల పాటు ఐమ్యాక్స్ స్క్రీన్లపై ఏకచత్రాధిపత్యం వహించనుంది. భారత్‌లో కూడా ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. దీంతో 'స్పైడర్ మ్యాన్' చిత్రం ఐమ్యాక్స్‌కు బదులుగా స్క్రీన్ఎక్స్, 4డీఎక్స్, డాల్బీ సినిమా వంటి ఇతర ప్రీమియం ఫార్మాట్లలో విడుదల కానుంది. వాస్తవానికి స్పైడర్ మ్యాన్ చిత్రాన్ని కూడా ఐమ్యాక్స్‌కు అనువైన 1.90:1 యాస్పెక్ట్ రేషియోలో చిత్రీకరించడం గమనార్హం.

ఐమ్యాక్స్ స్క్రీన్లు దక్కకపోయినప్పటికీ, 'స్పైడర్ మ్యాన్' అడ్వాన్స్ బుకింగ్స్ పలు దేశాల్లో రికార్డులను సృష్టిస్తున్నాయి. గతంలో నోలన్ తెరకెక్కించిన 'ఓపెన్‌హైమర్' విడుదల సమయంలోనూ ఇలాంటి ఆసక్తికర పోటీనే నెలకొంది. మరోవైపు 'ది ఒడిస్సీ'లో మ్యాట్ డామన్‌తో పాటు టామ్ హాలండ్, అన్నే హాథవే, రాబర్ట్ ప్యాటిన్సన్, జెండాయా వంటి భారీ తారాగణం నటిస్తోంది.

# మహేశ్–రాజమౌళి సినిమాపై బిగ్ అప్‌డేట్.. అప్పటిలోగా షూటింగ్ పూర్తవుతుందన్న జక్కన్న!

సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న భారీ పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'వారణాసి'పై అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ సినిమా అప్‌డేట్‌లను ఫ్యాన్స్ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రం షూటింగ్‌కు సంబంధించి రాజమౌళి స్వయంగా ఒక కీలక అప్‌డేట్ ఇచ్చారు. మరో నాలుగు నెలల్లో, అంటే ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నాటికి చిత్రీకరణ మొత్తం పూర్తి కానుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఫ్రాన్స్‌లో జరిగిన 'అన్సీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫెస్టివల్'లో పాల్గొన్న రాజమౌళి, ఒక అంతర్జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయాలు వెల్లడించారు. సినిమాలోని కీలకమైన యాక్షన్ సన్నివేశాలు, వారణాసిలో జరగాల్సిన ముఖ్యమైన షెడ్యూల్ ఇప్పటికే విజయవంతంగా పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం కేవలం కథను ముందుకు నడిపే చిన్న చిన్న సన్నివేశాలను, ప్యాచ్ వర్క్‌ను మాత్రమే చిత్రీకరించాల్సి ఉందని జక్కన్న వివరించారు. ఆయన మాటలతో సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నట్లు స్పష్టమైంది. ఈ చిత్రాన్ని ఐమాక్స్ (×హీూశ) ఫార్మాట్‌లో రూపొందించడంపై రాజమౌళి ఆసక్తికరమైన సాంకేతిక వివరాలు పంచుకున్నారు. ఈ కథను ఐమాక్స్ తెరపై చూస్తేనే అసలైన అనుభూతి కలుగుతుందని, అందుకే ఈ ఫార్మాట్‌ను ఎంచుకున్నామని తెలిపారు. అయితే, ఐమాక్స్ కోసం కథలో మార్పులు చేయలేదని, కేవలం సాంకేతిక సర్దుబాట్లు మాత్రమే చేశామని అన్నారు. సాధారణ సినిమా స్కోప్, ఐమాక్స్ రెండింటికీ అనుకూలంగా ఉండేలా 'అనోమార్ఫిక్ ఫ్రేమింగ్' అనే ప్రత్యేక పద్ధతిని ఉపయోగించి చిత్రీకరణ జరుపుతున్నట్లు వివరించారు. ఈ టెక్నిక్‌తో మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదురైనా ఆ తర్వాత పని సులభంగా సాగిందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రాజమౌళి నుంచి వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత




ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. రాజమౌళి తాజా ప్రకటనతో సినిమా విడుదల తేదీపై కూడా స్పష్టత వచ్చినట్లయింది.

## బ్లాక్ అవుట్‌ఫిట్‌లో 'సప్త సాగరాలు' బ్యూటీ..

# రుక్మిణి వసంత్ గ్లామర్ హాట్ టాపిక్!

తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కన్నడ ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్ తన సహజసిద్ధమైన నటనతో, హోమ్లీ లుక్స్‌తో మెప్పించిన ఈ బ్యూటీ, తాజాగా చేసిన ఒక స్టైలిష్ ఫొటోషూట్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. బ్లాక్ కలర్ డీప్ వినెక్ రిబ్బెడ్ కార్డిగాన్ టాప్‌లో మెడలో సింపుల్ గోల్డ్ చైన్ ధరించి ఆమె ఇచ్చిన క్లాసీ అండ్ గ్లామరస్ పోజులు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం.. ట్రెండీ లుక్‌లో మురిపిస్తున్న ముద్దుగుమ్మ: రుక్మిణి వసంత్ తన లాంగ్ హెయిర్‌ను ఫ్రీగా వదిలేసి, కెమెరా వైపు చూస్తూ ఇచ్చిన కిల్లింగ్ స్మైల్ కుర్రాళ్ల మనసులను దోచుకుంటోంది. ఇక ఈ ఫొటోషూట్‌లో రుక్మిణి స్టైలింగ్ చాలా డిఫరెంట్‌గా ఉంది. ఆమె వేసుకున్న బ్లాక్ బటన్-డౌన్ టాప్ క్రింది బటన్స్ ఓపెన్ చేసి ట్రెండీ అండ్ రిలాక్స్డ్ సిల్హౌట్ లుక్‌లో ఎంతో కాన్ఫిడెంట్‌గా కనిపించింది. ప్రముఖ ఫోటోగ్రాఫర్ సుజన ఈ బ్యూటిఫుల్ పిక్స్‌ను తన కెమెరాలో బంధించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి పాన్ ఇండియా రేంజ్‌కు: 2019లో కన్నడ చిత్రం 'బీర్బల్ త్రయం'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణి వసంత్‌కు, 'సప్త సాగరాలు దాటి' సినిమా ఒక బిగ్గెస్ట్ బ్రేక్ ఇచ్చింది. ఇక ఆ సినిమాలో ఆమె పండించిన ఎమోషన్స్ కు విమర్శకుల ప్రశంసలతో పాటు అవార్డులు కూడా వచ్చాయి. ఆ తర్వాత 'బాణదరియల్లి', 'బఘీరా' వంటి చిత్రాలతో తన వైవిధ్యాన్ని నిరూపించుకున్న ఈ నటి.. రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' లో నటిస్తూ పాన్ ఇండియా లెవెల్లో పాపులర్ అయింది. యష్, ఎన్టీఆర్ సినిమాలతో క్రేజీ లైన్ అప్: ప్రస్తుతం రుక్మిణి వసంత్ కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉందనే చెప్పాలి. రాకింగ్ స్టార్ యష్ సరసన మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'టాక్సిక్' లో మెలిస్సా పాత్రలో నటిస్తోంది. దీనితో పాటు, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ పాన్ ఇండియా యాక్షన్ ఎపిక్ 'డ్రాగన్' సినిమాలో కూడా రుక్మిణి లీడ్ హీరోయిన్‌గా ఎంపికై ప్రస్తుతం షూటింగ్‌తో ఫుల్ బిజీగా ఉంది. సౌత్ ఇండియాలోనే వన్ ఆఫ్ ది మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయిన రుక్మిణి వసంత్, అటు స్టార్ హీరోల ప్రాజెక్టులతో దూసుకుపోతూనే.. ఇటు తన సోషల్ మీడియా ఫొటోషూట్స్‌తో ఫ్యాన్స్‌ను అలరిస్తోంది. ఇక క్లాస్ ప్లస్ మాస్ కాంబినేషన్‌లో ఉన్న ఈ కన్నడ బ్యూటీ రాబోయే రోజుల్లో టాలీవుడ్‌లో మరింత రచ్చ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ రైజింగ్ స్టార్ క్రేజీ ప్రాజెక్టులకు మనమూ ఆల్ ది బెస్ట్ చెప్పేద్దాం..



# అల్లు సినిమాస్ లో 'నాగబంధం' రెడ్ కార్పెట్ ప్రీమియర్




అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్'. ప్రపంచవ్యాప్తంగా జూలై 3న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ఒక రోజు ముందే గ్రాండ్ ప్రీమియర్ షోను ఏర్పాటు చేశారు. జూలై 2న రాత్రి 9 గంటల నుంచి హైదరాబాద్ లోని అల్లు అర్జున్ కుటుంబానికి చెందిన 'అల్లు సినిమాస్' డాల్బీ సినిమా థియేటర్ లో ఈ రెడ్ కార్పెట్ ప్రీమియర్ జరగనుంది. ఈ ప్రత్యేక ప్రదర్శన కోసం చిత్రబృందం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అభిషేక్ నామా స్వీయ దర్శకత్వంలో కథ, స్క్రీన్‌ప్లే అందిస్తూ ఈ చిత్రాన్ని రూపొందించారు. 'ఒక పురాణ గాథకు నాంది' అంటూ ప్రచారం చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ, అడ్వెంచర్ అంశాలతో కూడిన ఈ కథాంశం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. లక్ష్మీ ఇరా, దేవాన్ష్ నామా సమర్పణలో వస్తున్న ఈ చిత్రాన్ని కిషోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు సినిమాస్, 7 స్టూడియోస్ కూడా నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నాయి. ఈ సినిమాకు ప్రైమ్ వీడియో డిజిటల్ స్ట్రీమింగ్ పార్ట్నర్‌గా వ్యవహరిస్తోంది. ఈ ప్రీమియర్ వేడుకతో సినిమాపై అంచనాలను మరింత పెంచేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఈ చిత్రంలో విరాట్ కర్ణ ప్రధాన పాత్రలో నటించగా... నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలు. జగపతిబాబు, మహేశ్ మంజ్రేకర్, మురళి శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను : కృతి సనన్



కృతి సనన్ ఇటీవల 'కాక్‌టెయిల్-2'తో బాలీవుడ్‌లో భారీ హిట్ సాధించింది. ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమ నుంచి బంపర్ ఆఫర్ అందుకుంది. విజయ్ దేవరకొండ, శౌర్యవ్‌తో కలిసి పాన్ ఇండియా స్థాయి చిత్రంలో కీలక పాత్రలో నటించనుందనే వార్త హల్‌చల్ చేస్తోంది. మరోవైపు, ఓ ఇంటర్వ్యూలో కృతి తన 12 ఏళ్ల సినిమా ప్రయాణం గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యింది. "ప్రారంభంలో చాలా కష్టాలు పడ్డాను. మోడలింగ్ రోజుల్లో నా మొదటి ఫొటో షూట్, మొదటి ర్యాంప్ వాక్ రెండూ పూర్తిగా ఫ్లాప్ అయ్యాయి. ఇంటికి వెళ్లి ఏడ్చాను. కానీ ఆపకుండా మళ్లీ ఆడిషన్లు చేశాను. ఆ పట్టుదలే నన్ను ఇక్కడి వరకు తీసుకొచ్చింది" అని గుర్తు చేసుకుంది. అంతేకాదు, బాలీవుడ్‌లోని నెపోటిజం పైనా కృతి తీవ్రంగా స్పందించింది. రణ్‌బీర్ కపూర్, అలియా భట్ లాంటి స్టార్ కిడ్స్ లో టాలెంట్ ఉందని, కష్టపడి నిరూపించుకున్నారని చెప్పిన కృతి... టాలెంట్ లేని కొందరు కేవలం ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ కారణంగా 8–9 ఏళ్ల పాటు వరుసగా అవకాశాలు పొందడం అన్యాయమని మండిపడింది. బ్యాక్‌గ్రౌండ్ లేని నటీనటులు మొదటి 2–3 ఏళ్లలోనే హిట్‌లు కొట్టకపోతే ఇండస్ట్రీ వారిని పక్కకు నెట్టేస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## టాలీవుడ్‌లో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న 'వందేమాతరం' తనయుడు



టాలీవుడ్‌లో వారసుల రాక కొత్తేమీ కాదు. ఇప్పటికే ఎంతో మంది స్టార్లు, టెక్నీషియన్ల పిల్లలు ఇండస్ట్రీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో యువకుడు చేరాడు. ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ కుమారుడు సుస్వర తరంగ్ హీరోగా వెండితెరకు పరిచయం కాబోతున్నాడు. సుస్వర తరంగ్ హీరోగా వీరేష్ కోకా దర్శకత్వంలో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ తెరకెక్కుతోంది. సురవి విజన్స్ బ్యానర్‌పై పి. చక్రధర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు డాలీ క్లాప్ కొట్టగా, గంటా రవితేజ (టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు కుమారుడు) కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత నల్లమలుపు బుజ్జి చిత్రబృందానికి స్క్రిప్ట్ అందజేశారు. ఈ చిత్రంలో సుస్వర తరంగ్ సరసన దివ్యాని మొండల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఎస్. చంద్రశేఖరన్ సినిమాటోగ్రాఫర్‌గా, బిబిన్ అశోక్ సంగీత దర్శకుడిగా, నిరంజన్ దేవరమానే ఎడిటర్‌గా వ్యవహరించనున్నారు. ఈ నెల 29 నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని చిత్ర యూనిట్ వెల్లడించింది. తండ్రిలాగే తనయుడు కూడా ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకుంటాడో లేదో చూడాలి.







